సాక్షి మెదక్

సోమవారం ౹ 11 ౹ సెప్టెంబర్ ౹ 2023



గంగపుత్రుల జీవితాల్లో వెలుగులు

మిషన్ కాకతీయతో చెరువులు నిండి గంగ పుత్రుల జీవితాల్లో వెలుగు వచ్చిందని ఆర్థిక, వైద్యారోగ్యా శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 8లో



విందుకు వెళ్తూ అనంతలోకాలకు..

నార్సింగి మండలం జప్తి శివనూర్ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. 8లో



పందులతో పరేషాన్

పత్తి రైతుకు అడవి పందులు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. రాత్రిళ్లు పంటలపై దాడి చేసి పత్తి కాయలను తింటున్నా యని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 9లో

న్యూస్‌రీల్

జోరువాన

మెదక్: జిల్లాలో ఆదివారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా పడిన వర్షానికి రోడ్లపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పెద్దశంకరంపేటలో అత్యధికంగా 33.3 మి.మీ, నిజాంపేట మండలం నార్లపూర్‌లో 1.5 మి.మీ వర్షపాతం నమోదైంది. పాపన్నపేట మండలం లింగంపల్లిలో 31.0 మి.మీ, మినుపూర్‌లో 24.0మి.మీ, అల్లాదుర్గంలో 20.5మి.మీ మాసాయిపేట, మెదక్‌లలో 17.0మి.మీ, టేక్మాల్‌లో 16.3 మీ. నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ఒంటికాలిపై నిలబడి నిరసన



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మెదక్ కలెక్టరేట్: సీఎం కేసీఆర్ తమను కరుణించి రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు వేడుకున్నారు. ఆదివారం కలెక్టరేట్ వద్ద వర్షంలో ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద చాకలి ఐలమ్మ చిత్ర పటానికి వినతిపత్రం సమర్పించారు. 15 ఏళ్లుగా పని చేస్తున్న తమను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలో 22వేల కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు. కార్యక్రమంలో జాక్ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బదిలీల్లో తప్పలను సవరించాలి



వినతిపత్రం ఇస్తున్న ఎస్టీయూ నాయకులు

మెదక్ కలెక్టరేట్: ఉపాధ్యాయుల బదిలీల్లో దొర్లిన తప్పులను సరిచేయాలని ఎస్టీయూ నాయకులు కోరారు. ఆదివారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రణీద్ కుమార్, రాజగోపాల్‌లు జిల్లా విద్యాధికారిని కలిసి మెమోరాండం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ .. డైరెక్టరెట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ విడుదల చేసిన టీచర్ల బదిలీ జాబితాలో తప్పులు ఉన్నాయని వాటిని సరిచేయాలన్నారు. మ్యూచువల్‌లో వచ్చిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు.

మౌలిక వసతులు కల్పించండి



మాట్లాడుతున్న వినోద్‌నాయక్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్ కేజీబీవీలో మౌలిక వసతులు కల్పించాలని గిరిజన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వినోద్‌నాయక్ అన్నారు. ఆదివారం కేజీబీవీని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. లోపల సీసీ కెమెరాలు సరిగ్గా పని చేయడం లేదని, విద్యార్థులకు రోజు రెండు అరటిపండ్లకు బదులు ఒక్కటే ఇస్తున్నారని ఆరోపించారు. కేజీబీవీలో సమస్యలను పరిష్కరించేలా నాయకులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సమితి మండల అధ్యక్షుడు రమేష్ రాథోడ్, చందు, ప్రభు, సురేష్ పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకు చేయూత



ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులతో సంస్థ సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో ఆర్థికంగా వెనుకబడిన 200 మంది ఒంటరి, వితంతు మహిళలకు బందన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేయూత అందించారు. ఆదివారం మండలంలోని గౌతోజీగూడెం, దండుపల్లి గ్రామాలకు చెందిన 14 మందికి కూరగాయల షాపు, కిరాణం, చిన్న తరహా షాపుల ఏర్పాటుకు సంస్థ ద్వారా రూ.75 వేల వరకు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఏరియా కో–ఆర్డినేటర్ నవీన్ సర్కారు, మేనేజర్ భూక్యా కిరణ్‌కుమార్‌లు తెలిపారు. 14 మంది లబ్ధిదారులకు దండుపల్లి బందన్ కార్యాలయం వద్ద ప్రొసీడింగ్, కూరగాయలు విక్రయానికి రిక్షాలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌతోజీగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, టీమ్ లీడర్, షహజాద్, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

జనసంద్రంగా ఏడుపాయల



ఏడుపాయల గర్భగుడిలో అమ్మవారి సేవలు ప్రారంభమయ్యాయి. మంజీరా ప్రవాహంతో 5 రోజులుగా మూతబడిన ఆలయం ఆదివారం తెరుచుకుంది. ఎల్లలుదాటి తరలి వచ్చిన భక్తులతో ఏడుపాయల జన సంద్రంగా మారింది. వర్షం పడుతున్నా పట్టించుకోకుండా ఆలయానికి చేరుకున్నారు. పూజారులు శంకరశర్మ, పార్థివ శర్మ ఆలయాన్ని శుద్ధి చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. బోనాలు తీసి, ఒడి బియ్యం పోసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చైర్మన్ బాలాగౌడ్, ఈఓ సార శ్రీనివాస్, ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. – పాపన్నపేట(మెదక్)



కనులపండువగా బోనాలు

మండలంలోని సంగాయిపేట శ్రీదుర్గామాత ఆలయంలో ఆదివారం బోనాలు కనులపండువగా జరిగాయి. గ్రామస్తులు మంజీరా నది నుంచి జలాలను తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకం, పూజలు నిర్వహించి, అమ్మవారి కల్యాణ వేడుక వైభవంగా నిర్వహించారు. – కొల్చారం(నర్సాపూర్):

సొంతింటి కల నెరవేరేనా?



మెదక్ జిల్లా కేంద్రంలో నిలిచిపోయిన డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణం

- జిల్లాకు మంజూరైన 'డబుల్' ఇళ్లు 4,776
- పంపిణీ చేసినవి 1,568 మాత్రమే
- ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పనులు
- పేదలకు తప్పని ఎదురు చూపులు

మెదక్: గూడులేని నిరుపేదలకు ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం నత్తనడకన కొనసాగుతోంది. ఆర్థికంగా స్తోమత లేని పేదలకు రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి అందిస్తామని 2014 లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులను సైతం స్వీకరించారు. బడ్జెట్‌లో కేటాయించిన ప్రకారం జిల్లాకు 4,776 ఇళ్లు మంజూరు చేశారు. లక్ష్యం ఘనంగా ఉన్నా.. ఆచరణ మాత్రం అంతంతే అన్నట్లుగా మారింది జిల్లాలో ఇళ్ల కేటాయింపు. చాలా చోట్ల నిర్మాణాలు పూర్తికాక, పూర్తయిన వాటిని పంపిణీ చేయకుండా వదిలేయడంతో ఎనిమిదేళ్లుగా అర్హులకు ఎదురు చూపులు తప్పడంలేదు.

జిల్లా వ్యాప్తంగా..

ప్రభుత్వం మెదక్ జిల్లాలో అర్హులకు 4,776 ఇళ్లను మంజూరు చేసింది. అందులో 3,779 ఇళ్లకు టెండర్ పిలువగా, 3,644 గృహాల పనులు ప్రారంభమయ్యాయి. వీటిలో 2,440 ఇళ్లు పూర్తి కాగా, 1,204 పనులు జరగాల్సి ఉంది. చాలా వరకు పునాది స్థాయిలో, మరికొన్ని స్లాబ్ వేసి వదిలేశారు. పూర్తి అయిన కొన్నింటిని మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని పిల్లకొటాల్ శివారులో 950 ఇళ్లు మంజూరవగా, 540 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిని గతేడాది ఆగస్టులో మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మిగతా 410 ఇళ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించినా.. పనులు ముందుకు సాగడంలేదు. నర్సాపూర్‌కు 500 ఇళ్లకు 250 మాత్రమే పూర్తయ్యాయి. మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయి. పూర్తయిన వాటిని పంపిణీ చేయకపోవటంతో అవి శిథిలావస్థకు చేరాయి. చేగుంట మండలానికి 1,250 ఇళ్లు మంజూరవగా, 108 మాత్రమే పూర్తయ్యాయి. వాటిని ఇంకా లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. ఇదే మండలం కొండాపూర్ గ్రామంలో 20 ఇళ్ల నిర్మాణం పూర్తయినా.. అధికారికంగా పంపిణీ చేయలేదు. దీంతో గ్రామానికి చెందిన కొందరు పేదలు ఇళ్లను ఆక్రమించి నివాసం ఉంటున్నారు. మెదక్ మండలం పాతూర్, రాయినిపల్లి గ్రామాలకు 40 చొప్పున కేటాయించినా.. నేటికి పనులు మొదలుకాలేదు. కొల్చారం మండలంలోని కొల్చారం, ఎనగండ్లలో ఇదే పరిస్థితి. చిన్నశంకరంపేట మండలంలో కామారం, మీర్జాపల్లి, కొర్విపల్లిలో కూడా నిర్మాణాలు పూర్తికాలేదు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలకే పంపిణీ..

జిల్లాలో మొదటి దశలో పూర్తయిన 2,440 ఇళ్లలో పంపిణీ చేసినవి 1,568 కాగా ఇంకా 872 పంపిణీ చేయాల్సి ఉంది. కాగా ఇప్పటివరకు పంపిణీ చేసిన వాటిలో బీఆర్‌ఎస్ కార్యకర్తలకే ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. లబ్ధిదారుల ఎంపికను సర్పంచులు, కౌన్సిలర్లు చేశారు. ఈ నెల 21న రెండో విడత ప్రారంభించాలని, అర్హుల ఎంపికను అధికారులకు అప్పగించాలని కోరుతున్నారు. ఇప్పుడైనా అర్హులకు ఇళ్లు అందుతాయో లేదో వేచి చూడాల్సిందే.

గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయం

- మద్యం దుకాణాల్లో రిజర్వేషన్ కేసీఆర్ ఘనతే
- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు
- సిద్దిపేటలో హరీశ్‌రావు ఉండటం మీ అదృష్టం: శాసన సభ డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్
- గౌడ ఏసీ కన్వెన్షన్ సెంటర్ ప్రారంభం



మొకు, కల్లుకుండతో మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

సిద్దిపేటకమాన్: గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో రూ.6కోట్లతో నిర్మించిన (శ్రీ మహా రేణుక ఎల్లమ్మ) గౌడ ఏసీ కన్వెన్షన్ సెంటర్‌ను శాసన సభ డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్‌తో కలిసి మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. గౌడ కులస్తులు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఏసీ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించినట్లు తెలిపారు. పేద గౌడ కులస్తులు శుభకార్యాలు నిర్వహించుకోవడానికి ఉచితంగా ఫంక్షన్ హాల్ ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో రూ.12కోట్లతో ఏర్పాటు చేసిన నీరా కేఫ్‌లాగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. లంచం కోసం ఆనాటి పాలకులు, అధికారులు కల్లు డిపోలను మూసివేయగా నేడు మద్య దుకాణాల్లో గౌడ కులస్తులకు రిజర్వేషన్లు కల్పించామన్నారు. సర్దార్ పాపన్న జయంతి, వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రూ.3కోట్లతో ట్యాంక్ బండ్‌పై సర్దార్ పాపన్న విగ్రహాన్ని సీఎం కేసీఆర్ నెలకొల్పనున్నారన్నారు. పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునరుద్ధరణ కోసం సహకారం అందిస్తానన్నారు. అంతకుముందు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఎక్కడాలేని విధంగా సిద్దిపేటలో గౌడ కులస్తులకు ఏసీ కన్వెన్షన్ సెంటర్ నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కన్వెన్షన్ సెంటర్ శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి చెట్టు పన్ను రద్దు చేయించామని తెలిపారు. హైదారాబాద్ తర్వాత సిద్దిపేటలో అన్ని రంగాల్లో అభివృద్ధి కనబడుతోందన్నారు. సిద్దిపేటలో హరీశ్‌రావు ఎమ్మెల్యేగా ఉండడం మీ అదృష్టమన్నారు. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు ఆరడుగుల బుల్లెట్ అని.. సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని హరీశ్ పనితీరు గురించి అభివర్ణించారు. గౌడ కులస్తుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను చేపట్టారన్నారు. అంతకుముందు రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్, గీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ రవి కుమార్‌గౌడ్, జెడ్పీ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మెదక్ చర్చిలో స్త్రీల మైత్రి



సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్న మహిళా భక్తులు

మెదక్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సీఎస్‌ఐ చర్చిలో ఆదివారం స్త్రీల మైత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకే చర్చికి చేరుకున్న మహిళలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా స్త్రీల మైత్రి సభ్యులు ప్రత్యేక గీతాలాపన చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చర్చి ప్రెసిబెటరి ఇన్‌చార్జి శాంతయ్య భక్తులనుద్దేశించి దైవ సందేశం ఇచ్చారు. దూర ప్రాంతాల భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్చి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పక్షంలో బకాయిలు చెల్లిస్తాం

జహీరాబాద్: చెరకు రైతులకు చెల్లించాల్సిన మొత్తం బకాయిలను పక్షం రోజుల్లోగా చెల్లిస్తామని ట్రైడెంట్ చక్కర కర్మాగారం ఎండీ రామ్‌నాథ్ తెలిపారు. ఆదివారం పట్టణంలో కర్మాగారం వాటాదారు కిజర్ యాఫైతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇంకా రూ.9 కోట్లమేర బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. వీటిలో సగం ఒక వారంలో, మిగతా సగం మరో వారంలో చెల్లిస్తామని పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో చెల్లింపుల్లో జాప్యం జరిగిందన్నారు. వారం రోజుల్లో కర్మాగారంలో క్రషింగ్ నిమిత్తం మరమ్మతు చేపడుతున్నట్లు తెలిపారు. నవంబర్ 10వ తేదీ నుంచి క్రషింగ్ ప్రారంభిస్తామన్నారు. కర్మాగారాన్ని రూ.150 కోట్లతో విస్తరణ, ఇథనాల్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు వివరించారు. వచ్చే సీజన్‌లో 4.50లక్షల టన్నుల చెరకును క్రషింగ్ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. లీజుతో రైతులకు సరైన సమయంలో బిల్లులు చెల్లించలేకపోయిందని, పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మే ఉద్దేశం స్పష్టం చేశారు.

మమ్మేలు మల్లన్న..

కొమురవల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. మల్లన్నా.. మమ్మేలు అంటూ భక్తుల నామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. శ్రావణమాసంలో చివరి వారం కావడంతో సుమారు 20 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఒడిబియ్యం, కేశఖండన, గంగిరేణి చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, స్వామిగౌడ్‌లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



రాజగోపురం ఎదుట భక్తుల సందడి

వీర వనిత చాకలి ఐలమ్మ

- బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి శంకర్ నాయక్
- కలెక్టరేట్‌లో ఘనంగా వర్ధంతి



కలెక్టరేట్‌లో ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

మెదక్ కలెక్టరేట్: బానిస బతుకుల వెట్టిచాకిరి విముక్తి కోసం రజాకార్లపై చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శమని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్‌లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని నర్సాపూర్–చేగుంట చౌరస్తాలో ఐలమ్మ విగ్రహానికి అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారులు సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రణయ్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి, యూత్ అధ్యక్షుడు మల్లారెడ్డిపేట విజయ్, నాయకుడు చంద్రం, పట్టణ అధ్యక్షుడు చౌదరి మల్లేశం, యాదగిరి, కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని నర్సాపూర్–చేగుంట ఎక్స్‌రోడ్డులో ఐలమ్మ విగ్రహానికి సీపీఎం నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు పోరాట వారసులు..

కమ్యూనిస్టులే నిజమైన సాయుధ పోరాట వారసులనీ, వీరిని విమర్శించే హక్కు బీజేపీకి లేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సైకిలాబ్‌బాబు అన్నారు. సీపీఎం జిల్లాకమిటి ఆధ్వర్యంలో మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైకిలాబ్ మాట్లాడుతూ మహత్తర పోరాట చరిత్ర కలిగిన తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కించపరుస్తూ బీజేపీ తప్పుదోవ పట్టిసుందని తీవ్రంగా విమర్శించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం మాట్లాడుతూ సెప్టెంబర్ 10నుండి 17వరకు సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేగుంట మండలం పొలంపల్లి లోని కెవల్ కిషన్ విగ్రహం వద్ద ముగింపు సభ ఉంటుందని తెలిపారు. సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎంజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.బస్వ రాజు, జిల్లా కమిటీ సభ్యులు కె.గీత, కార్యకర్తలు మోహిన్ ఉద్దీన్, లచ్చాగౌడ్, దేవయ్య, రహీమ్, కమల, దాసు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరించేందుకు కుట్రలు

- సీపీఐ జిల్లా ఇన్‌చార్జి నరసింహారావు



మాట్లాడుతున్న నరసింహారావు

నర్సాపూర్: తెలంగాణ విమోచన దినోత్సవం పేరిట సాయుధ పోరాటం నుంచి విమోచన వరకు జరిగిన చరిత్రను వక్రీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని సీపీఐ జిల్లా ఇన్‌చార్జి నరసింహారావు ఆరోపించారు. ఆదివారం నర్సాపూర్‌లో జరిగిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సాయుధ పోరాటం నుంచి ఇప్పటి వరకు కమ్యూనిస్టులు 30లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టారని గుర్తుచేశారు. మెదక్ జిల్లాలో దివంగత సీపీఐ నాయకులు కేవల్‌కిషన్, చిలుముల విఠల్‌రెడ్డి భూ పోరాటాలు చేసి పేదలకు అండగా నిలిచారన్నారు. కమ్యూనిస్టులు బలహీనమయ్యారని వస్తున్న మాటల్లో నిజం లేదని అన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకుని చైతన్యవంతులైతేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. తెలంగాణ చరిత్రను ప్రజలకు తెలిసేలా ఈ నెల 11 నుంచి 17వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఖాలేక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో పోరాడుతాం



ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మ్యాడం బాలకృష్ణ

మెదక్: వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ అందరికీ ఆదర్శమని పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ అన్నారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహనికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ. గతేడాది ఐలమ్మ వర్ధంతి రోజున మంత్రి హరీశ్‌రావు మెదక్‌కు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని, ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కళాశాల మంజూరు చేయకుంటే 14న మెదక్ బంద్ నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, న్యాయవాదులు కలిసి వచ్చి బంద్‌కు మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడూర్ నవీన్, శ్రీశైలం, జాకీర్, బాలరాజ్ గౌడ్, కోటిరాజు, మధు తారక్, శాలిపేట రాజు, శేరిపల్లి అనిల్, వెంకట్రావు పల్లి కిషన్, వెంకటేష్, అర్జున్, అమీర్, గణేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

కౌన్సెలింగ్‌కు 280 మంది



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

నంగునూరు(సిద్దిపేట): రాజగోపాల్‌పేట పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన కౌన్సెలింగ్‌కు 280 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా అధికారులు ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించి ఐడీ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, నితిన్‌పవార్, రాజు, శ్రీనివాస్, కవిత, జ్యోతి,విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో చోరీ

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని పాత దొమ్మాట రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన ఆదివారం వెలుగుచూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు. రోజు మాదిరిగా శనివారం ఉదయం పూజారి ఎల్లమ్మ గుడిలో దీపం వెలిగించి వెళ్లాడు. ఆదివారం వెళ్లి చూడగా గుడి తాళాలు పగులగొట్టి ఉండటం చూసి చోరీ జరిగినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించి, రూ.14,500 విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

రిలే దీక్షలకు మద్దతు



దీక్షా శిబిరం వద్ద బీసీ నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని సంగారెడ్డిలో ఎమ్మార్పీఎస్ నాయకులు తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు ఆదివారం బీసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీ బీజేపీ మరిచిపోయిందన్నారు. ఎన్నో వివాదాస్పద బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదింపజేసుకుంది కానీ, అందరికీ అనుకూలంగా ఉన్న వర్గీకరణను మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాండు, రాజు, ప్రవీణ్, సాయి పాల్గొన్నారు.

కుళ్లిన మాంసం విక్రయాలు!


నర్సాపూర్: నర్సాపూర్ మటన్ మార్కెట్‌లో కుళ్లిన మాంసం విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. 'ఆదివారం పట్టణంలోని ఓ ప్రభుత్వ ఉద్యోగి తన కుమారున్ని మాంసం తీసుకురావడానికి పంపించాడు. వ్యాపారి కుళ్లిన మాంసం ఇచ్చి పంపించాడు. తిరిగి వెళ్లి ప్రశ్నిస్తే తప్పు జరిగిందని వ్యాపారి చెప్పాడు'. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళికి ఫిర్యాదు చేయగా.. ఆయన దుకాణానికి వచ్చి కుళ్లిన మాంసం పరిశీలించి పారవేశాడని స్థానికులు తెలిపారు. కానీ ఆ వ్యాపారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇలా కుళ్లిన మాంసం అమ్ముతున్నారని ఆరోపించారు.

విద్యుదాఘాతంతో ముగ్గురికి గాయాలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): షార్ట్‌సర్క్యూట్‌తో ముగ్గురికి గాయాలైన సంఘటన తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌కు చెందిన అభిషేక్, రోహిత్, బసులు జీవనోపాధి కోసం ఉస్మాన్‌నగర్‌కు వలస వచ్చారు. ఇక్కడ లేబర్ క్యాంపులో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నారు. కాగా శనివారం రాత్రి నిద్రపోయే సమయంలో వారి రూమ్‌లో కూలర్ పక్కన బ్యాటరీ వాహనానికి చార్జింగ్ పెట్టి పడుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున ముగ్గురు నిద్రపోతున్న సమయంలో షార్ట్ సర్క్యూట్ అయి వారు పడుకున్న పరుపుకు నిప్పు అంటుకుంది. దాంతో ముగ్గురికి గాయాలయ్యాయి. అభిషేక్‌కు 80శాతం గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆదివారం రోహిత్ తండ్రి ప్రదీప్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంగపుత్రుల జీవితాల్లో వెలుగులు

- మిషన్ కాకతీయతో చెరువుల్లో చేపల పంట
- రూ 2 వేల కోట్లతో సంక్షేమం
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్ యాదవ్

సిద్దిపేటజోన్: ఒకప్పుడు చెరువుల్లో నీళ్లు, చేపలు లేక మత్స్యకారుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉండేదని, మిషన్ కాకతీయ ద్వారా ఇప్పుడు ఆ రెండూ పుల్లుగా ఉండటంతో గంగపుత్రుల జీవితాల్లో వెలుగు వచ్చిందని ఆర్థిక, వైద్యారోగ్యా శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక చింతల్ చెరువులో మత్స్యశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి చేప పిల్లల్ని వదిలారు. అనంతరం పత్తి మార్కెట్ యార్డులో సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని 8వేల మంది మత్స్య కారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో చేపలను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు బెంగాల్, మహారాష్ట్ర, విజయవాడకు సిద్దిపేట నుంచి ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేలకు ప్రభుత్వం పైసలు ఇచ్చేది కాదని, దీంతో పల్లెల్లో చెరువుల మరమ్మతులకు కష్టంగా ఉండేదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో పింక్(మాంసం),బ్లూ(చేపలు),వైట్(పాలు) అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతినిధులు, అధికారులు తెలంగాణ వచ్చి నేర్చుకునేలా ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చేపలు, రొయ్యల, గొర్రెల పంపిణీ ఉచితంగా చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొందరు భూమి ధర పెరిగిపోయిందని వ్యాఖ్యలు చేస్తున్నారని, అభివృద్ధి లేకుంటే ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. అభివృద్ధిలో హైదరాబాద్‌తో సిద్దిపేట పోటీ పడుతుందన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ సొసైటీలో సభ్యత్వం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రూ 2 వేల కోట్లతో గంగపుత్రుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్నారు.

ఆయా కార్యక్రమాల్లో ఎంపీ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీష్ శాఖ కమిషనర్ లచ్చిరాం బుక్యా, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజిత వేణుగోపాల్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్స్, టీయూడబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్, కార్యదర్శి విరహత్, జిల్లా అధ్యక్షుడు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

కార్డుతో ప్రయోజనం



మాకు ఇప్పటివరకు ఎలాంటి కార్డు లేదు, తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలను సులభంగా పొందుతాం
-కనకయ్య(గొల్లపల్లి, రాయపోల్)

మంత్రి హరీశ్ రావుకు కృతజ్ఞతలు



రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా సిద్దిపేట గుర్తింపు కార్డులు ఇవ్వడం సంతోషంగా ఉంది. చేపలు పట్టే వత్తిలో ఉన్నామని, కార్డు ద్వారా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని, మంత్రి హరీశ్ రావుకు గంగపుత్రుల పక్షాన కృతజ్ఞతలు
-రాజేందర్(పుల్లూర్, సిద్దిపేట)

జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ అండ

నాడు తెలంగాణ ఉద్యమంలో, నేడు రాష్ట్ర అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, మీకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. స్థానిక విపంచి ఆడిటోరియంలో ఆదివారం టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చినట్టు, సీఎం సహాయ నిధి ద్వారా 220మంది జర్నలిస్టుల వైద్యం కోసం తానే స్వయంగా ఎల్‌ఓసీ ఇచ్చినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ అప్పట్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విలేకరుల కోసం బస్ పాసులు అందించారని గుర్తు చేశారు. జిల్లాలో 649మందికి అక్రిడేషన్లు అందించామని తెలిపారు. సిద్దిపేటలో రూ.70 లక్షలు, దుబ్బాక, హుస్నాబాద్ కు రూ.20లక్షల చొప్పున ప్రెస్ క్లబ్‌కు నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇటీవల గజ్వేల్‌లో ఆత్మహత్య చేసుకున్న విలేకరి వేణుమాధవ్ కుటుంబానికి రూ.2లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో జిల్లాలో ఉన్న జర్నలిస్టుల కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి 134 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. టీయూ డబ్ల్యూజే తో తనకు దగ్గరి అనుబంధం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా రంగాచారి, ప్రధాన కార్యదర్శిగా అరుణ్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న స్వర్ణకార సంఘం సభ్యులు

నారాయణఖేడ్: అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు సత్యంచారి ఆధ్వర్యంలో సభ్యులు ఎమ్మెల్యేను కలిసి సంఘ భవనానికి స్థలం కేటాయించడంతోపాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈనెల 17న ఖేడ్‌లో నిర్వహించనున్న విశ్వకర్మ జయంతి మహోత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం వారు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రుబీనానజీబ్ తదితరులను సన్మానించారు. సంఘం అధ్యక్షుడు సత్యంచారి, బాధ్యులు వెంకటేశం చారి, అశోక్ చారి, బీబీపేట రవి చారి, రమేష్‌చారి సంఘ సభ్యులు పాల్గొన్నారు. అలాగే పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తా సమీపంలో నిర్మించిన మార్కండేయ భవన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. వంటగది నిర్మాణం కోసం రూ.10 లక్షల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన వెంట జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్‌బుజ్జి పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్శితులై పార్టీలోకి..

ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

సంగారెడ్డి మున్సిపాలిటీ: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్ అధ్యక్షతన సీనియర్ నాయకుడు అలీమ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సమక్షంలో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో చౌటకూరు మండలం శివంపేట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సుమారు 80 మందికిపైగా బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పారు. పార్టీలో చేరిన వారిలో బండారి శంకరయ్య, ఎరగోటి ఆంజనేయులు, శివనాపురం లక్ష్మయ్య, ఏర్పుల విఠల్, చాకలి కృష్ణ, పల్లపు సామయ్య, ఖదీర్, అజీజ్, కుమార్, సాయిరామ్, నర్సింలు, ఎరగోటి యాదగిరి, జెరుపాటి కుమార్, మక్కని రమేశ్, దండుగల బాబు, మన్నె అంతమ్మ, బండనోయిన జయమ్మ, పుట్టి యాదగిరి, దండుగుల సాయిలు, మక్కని నవీన్, మక్కాని పవన్ తదితరులున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మిరియాల గోపాల్, మిరియాల రాములు, నాయకులు సదానందరెడ్డి, రాజేందర్, సంతోష్,. రాజు, సునీల్, కలిల్‌అ, అఖిల్ యాదవ్ ,బాలు,నవీన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



నాయకులతో దామోదర రాజనర్సింహ

మునిపల్లి(అందోల్): కాంగ్రెస్ అభివృద్ధి కోసం అంకిత భావంతో పని చేయాలని నాయకులు, కార్యకర్తలకు సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితుడు దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని బుస్సారెడిపల్లిలో ఆయా పార్టీలకు చెందిన పలువురు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాజనర్సింహ మాట్లాడారు. కార్యకర్తలందరికీ అండగా ఉంటానన్నారు.

గద్దర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తా

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రజాగాయకుడు గద్దర్‌తో కలిసి అనేక పోరాటాలు చేసినట్లు రాష్ట్ర కార్మిక సంఘం నేత కొల్లూరి సత్తయ్య గుర్తుచేసుకున్నారు. శనివారం రాత్రి తెల్లాపూర్‌లో కొల్లూరి భరత్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గద్దర్‌తో ఉన్న అనుబంధాన్ని భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా 2ఎకరాల భూమిని కేటాయించి అందులో రూ.30 లక్షలతో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. మహబూబ్‌నగర్ జిల్లా పెబ్బేరులో బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో దీనిని ఏర్పాటు చేస్తానని తెలిపారు. త్వరలో తన ఉద్యోగ విరమణ ఉందని, తనకు వచ్చే డబ్బుల్లో సగం విగ్రహ ఏర్పాటుకు వెచ్చిస్తానని చెప్పారు. అక్కడే బుద్ధుని విగ్రహంతో పాటు ఉద్యాన వనాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

నంగునూరు(సిద్దిపేట): పిడుగు పాటుకు గేదె మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి నంగునూరులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కదూరి శ్రీనివాస్‌రెడ్డి తన కొట్టంలో గేదెను కట్టి ఉంచాడు. శనివారం రాత్రి పిడుగు పడడంతో గేదె మృతి చెందింది. దాని విలువ రూ.లక్ష 30 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

హాఫ్ మారథాన్‌లో సిద్దిపేట రన్నర్స్



హాఫ్ మారథాన్‌లో పాల్గొన్న సిద్దిపేట రన్నర్స్

సిద్దిపేటకమాన్: హైదరాబాద్‌లో ఆదివారం హ్యాన్స్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన హాఫ్ మారథాన్‌లో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. రాజు, కూరెళ్ల రవి, కీసరి రమేష్, కీసరి విజయ్‌గౌడ్, కూరేళ్ల మురళి, శ్రీనివాస్, అశోక్, పరంధాములు, వెంకట్, కృష్ణారెడ్డి, మహేష్, నర్సింలు తదితరులు 21కే రన్ పూర్తి చేశారు.

చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న చింతా ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని హరిజనవాడలో నూతనంగా నిర్మిస్తున్న మెదక్ అనుబంధ సంస్థ సీఎస్‌ఐ చర్చి నిర్మాణ పనులను ఆదివారం చింతా ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు లక్షల రూపాయల నగదును చర్చి నిర్వాహకులకు అందజేశారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి చింతా ప్రభాకర్ గెలుపునకు సహకరిస్తామని ప్రమాణం చేసి కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. సీఎస్‌ఐ చర్చి అభివృద్ధికి రూ.10లక్షలు, మరో చర్చి నిర్మాణానికి మరో రూ.5 లక్షలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా హరిజనవాడలో మహిళ సంఘం భవన నిర్మాణానికి రూ.65 లక్షలు, అంబేడ్కర్ విగ్రహం సుందరీకరణకు మరో రూ.8లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. హరిజనవాడ అభివృద్ధికి మంత్రి హరీశ్ రావు సహకారంతో అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని, సంగారెడ్డిలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చౌదరి ప్రకాష్, ఫాస్టర్ సీఎస్‌ఐ చర్చి అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాలొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు



సాయిబాబా ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని, అన్నివర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం వీరారెడ్డిపల్లి, కానుకుంట గ్రామాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా అన్నారం గ్రామంలో సాయిబాబా దేవాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేవాలయాల నిర్మాణ పనులకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ మురళి తదితరులు పాల్గొన్నారు.

అప్పులు తీర్చలేక యువకుడి ఆత్మహత్య



సందీప్‌కుమార్ (ఫైల్)

నర్సాపూర్‌రూరల్: స్వయం ఉపాధి కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక ఓ నిరుద్యోగ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మండలం రాంచంద్రపురంలో ఆదివారం చోటు చేసుకుంది. మృతుని తండ్రి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వడ్ల గిరికి ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. పెద్ద కొడుకు సందీప్‌కుమార్(26) డిప్లొమా వరకు చదివి మధ్యలోనే మానేశాడు. ఇతనికి పెళ్లి కాలేదు. ఎలాంటి ఉద్యోగం లేకపోవడంతో స్వయం ఉపాధితో ఎదుగుదామని అప్పు చేసి ఆటో కొనుగోలు చేశాడు. దానిపై సంపాదన లేక అప్పు ఎలా తీర్చాలో అని మదన పడేవాడు. దీంతో మద్యానికి బానిస అయ్యాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 6గంటల సమయంలో ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కడుపులో మంటలు భరించలేక తండ్రికి ఫోన్‌చేసి విషయం చెప్పాడు. సందీప్ కుమార్‌ను నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి సంగారెడ్డికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం 12.20గంటలకు మృతి చెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు నర్సాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో బాధపడుతూ...

సిద్దిపేటకమాన్: అనారోగ్యంతో బాధపడుతూ ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేటలో చోటుచేసుకుంది. సిద్దిపేట టూటౌన్ సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నోజు స్వప్న, బ్రహ్మచారి(38) దంపతులకు ఇద్దరు కూతుళ్లు. వారు సిద్దిపేట కేసీఆర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. బ్రహ్మచారి కొన్నేళ్లు డ్రైవర్‌గా పనిచేశాడు. ఐదేళ్లగా పక్షవాతంతో బాధపడుతూ ఏ పని చేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. రాఖీ పండగ సందర్భంగా గత నెల 31వ తేదీన భార్యాపిల్లలతో కలిసి మారుతీనగర్‌లోని తన అత్తగారింటికి వెళ్లాడు. ఏ పనిచేయకుండా ఖాళీగా ఉంటున్నానే బాధతో అత్తగారి ఇంటి నుంచి కేసీఆర్ నగర్‌లోని తన నివాసానికి వచ్చాడు. శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఇంటికి వచ్చి చూడగా ఉరి వేసుకుని ఉన్నాడు. వెంటనే అతడిని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు సిద్దిపేట టూటౌన్ ఏఎస్‌ఐ ఉమారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విందుకు వెళ్తూ అనంతలోకాలకు..

- జప్తి శివునూర్ వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- ప్రమాదంలో ఇద్దరు మృతి



ప్రమాదంలో దెబ్బతిన్న కారు




లింగారెడ్డి (ఫైల్)



వెంకట్రాంరెడ్డి (ఫైల్)

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం జప్తి శివునూర్ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్‌ఐ అహ్మద్ మోహినుద్దీన్ తెలిపిన వివరాలు. నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పెంటపర్తి బాపురెడ్డి కుమారుని వివాహం ఇటీవలే జరిగింది. ఈమేరకు ఆదివారం రామాయంపేటలోని ఓ ఫంక్షన్ హాలులో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. బాపురెడ్డి తన బావ కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్‌పేటకు చెందిన సిరికొండ లింగారెడ్డి, తోడల్లుడు సిద్దిపేట జిల్లా వెంకటాపూర్‌కు చెందిన ముత్యాల వెంకట్‌రాంరెడ్డితో కలిసి కారులో జంగరాయి నుంచి రామాయంపేటకు వస్తున్నారు. ఈ క్రమంలో జప్తి శివునూర్‌వద్ద జాతీయ రహదారి పక్కన ఆగిఉన్న లారీని వెనుకనుంచి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకట్‌రాంరెడ్డి (55) అక్కడిక్కడే మృతిచెందగా, లింగారెడ్డి (48) రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన బాపురెడ్డిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. ప్రమాదం కారణంగా హైవేపై రెండు గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. ఎస్‌ఐ ప్రమాదాలకు గురైన వాహనాలను పక్కకు తప్పించి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. ప్రమాదం విషయం తెలుసుకొని మృతుల బంధువులు పెద్దసంఖ్యలో ఆస్పత్రికి చేరుకొని విలపించారు. ప్రమాదంలో మృతిచెందిన లింగారెడ్డి బీఆర్‌ఎస్ అంబర్‌పేట గ్రామ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య కాపురానికి రావడం లేదని..



సాజిద్ (ఫైల్)

రామాయంపేట(మెదక్): మూడు రోజుల క్రితం అదృశ్యమైన సిద్దిపేట జిల్లాకు చెందిన యువకుడు ఆదివారం మండలంలోని ప్రగతి ధర్మారం శివారులోని చెరువులో శవమై తేలాడు. ఎస్‌ఐ రంజిత్ తెలిపిన వివరాలు. దుబ్బాక మండలం లచ్చపేట గ్రామానికి చెందిన మహ్మద్ సాజిద్(30) 15 రోజుల క్రితం ప్రగతి ధర్మారంలో ఉండే మేనత్త దూదేకుల మున్ని ఇంటికి వచ్చాడు. గురువారం ఇంటి నుంచి వెళ్లిన సాజిద్ తిరిగి రాలేదు. దీంతో అతని మేనత్త శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదైంది. ఆదివారం ఉదయం పెద్ద చెరువులో తేలిన మృతదేహాన్ని పరిశీలించి అది సాజిద్‌గా గుర్తించారు. మృతుడి భార్య పుట్టింటికి వెళ్లి కాపురానికి రావడం లేదని మనోవేదనకు గురై చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని మున్ని తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరికి గాయాలు

జిన్నారం(పటాన్‌చెరు): రెడీమిక్స్ ట్యాంకర్ వాహనం ఢీకొని ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలైన ఘటన జిన్నారం మండలంలోని బొల్లారం పారిశ్రామిక వాడలో ఆదివారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు. బొల్లారం పారిశ్రామిక వాడలో రెడీమిక్స్ వాహనాన్ని డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి రోడ్డుపై వెళ్తున్న కరుణాకర్, కృష్ణారెడ్డిని ఢీకొట్టాడు. దీంతో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరూ ఓ పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా రెడిమిక్స్ పరిశ్రమ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.

...నాయకులు కోరారు. ఆదివారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రణీద్ కుమార్, రాజగోపాల్‌లు జిల్లా విద్యాధికారిని కలిసి మెమోరాండం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ .. డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ విడుదల చేసిన టీచర్ల బదిలీ జాబితాలో తప్పులు ఉన్నాయని వాటిని సరిచేయాలన్నారు. మ్యూచువల్‌లో వచ్చిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు.

...దుకు ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం నత్తనడకన కొనసాగుతోంది. ఆర్థికంగా స్తోమత లేని పేదలకు రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి అందిస్తామని 2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులను సైతం స్వీకరించారు. బడ్జెట్‌లో కేటాయించిన ప్రకారం జిల్లాకు 4,776 ఇళ్లు మంజూరు చేశారు. లక్ష్యం ఘనంగా ఉన్నా.. ఆచరణ మాత్రం ...పనులు జరగాల్సి ఉంది. చాలా వరకు పునాది స్థాయిలో, మరికొన్ని స్లాబ్ వేసి వదిలేశారు. పూర్తి అయిన కొన్నింటిని మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని పిల్లికొటాల్ శివారులో 950 ఇళ్లు మంజూరవగా, 540 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిని గతేడాది ఆగస్టులో మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మిగతా 410 ఇళ్లను రెండు నెలల్లో పూర్తి ...కంగా పంపిణీ చేయలేదు. దీంతో గ్రామ... దిన కొందరు పేదలు ఇళ్లను ఆక్రమించి... ఉంటున్నారు. మెదక్ మండలం పాతూర్,... పల్లి గ్రామాలకు 40 చొప్పున కేటాయించిన... పనులు మొదలుకాలేదు. కొల్చారం మండ... కొల్చారం, ఎనగండ్లలో ఇదే పరిస్థితి. చిన్న... పేట మండలంలో కామారం, మీర్జాపల్లి... పల్లిలో కూడా నిర్మాణాలు పూర్తికాలేదు.

మౌలిక వసతులు కల్పించండి



మాట్లాడుతున్న వినోద్‌నాయక్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్ కేజీబీవీలో మౌలిక వసతులు కల్పించాలని గిరిజన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వినోద్ నాయక్ అన్నారు. ఆదివారం కేజీబీవీని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. లోపల సీసీ కెమెరాలు సరిగ్గా పని చేయడం లేదని, విద్యార్థులకు రోజు రెండు అరటిపండ్లకు బదులు ఒక్కటే ఇస్తున్నారని ఆరోపించారు. కేజీబీవీలో సమస్యలను పరిష్కరించేలా నాయకులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సమితి మండల అధ్యక్షుడు రమేష్ రాథోడ్, చందు, ప్రభు, సురేష్ పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకు చేయూత



ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులతో సంస్థ సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో ఆర్థికంగా వెనుకబడిన 200 మంది ఒంటరి, వితంతు మహిళలకు బందన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేయూత అందించారు. ఆదివారం మండలంలోని గౌతోజీగూడెం, దండుపల్లి గ్రామాలకు చెందిన 14 మందికి కూరగాయల షాపు, కిరాణం, చిన్న తరహా షాపుల ఏర్పాటుకు సంస్థ ద్వారా రూ.75 వేల వరకు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఏరియా కో-ఆర్డినేటర్ నవీన్ సర్కార్, మేనేజర్ భూక్యా కిరణ్‌కుమార్‌లు తెలిపారు. 14 మంది లబ్ధిదారులకు దండుపల్లి బందన్ కార్యాలయం వద్ద ప్రొసీడింగ్, కూరగాయలు విక్రయానికి రిక్షాలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌతోజీగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, టీమ్ లీడర్, షహజాద్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ చర్చిలో స్త్రీల మైత్రి

మెదక్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సీఎస్ఐ చర్చిలో ఆదివారం స్త్రీల మైత్రీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకే చర్చికి చేరుకున్న మహిళలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా స్త్రీల మైత్రి సభ్యులు ప్రత్యేక గీతాలాపన చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చర్చి ప్రెసిబెటరి ఇన్‌చార్జి శాంతయ్య భక్తులనుద్దేశించి దైవ సందేశం ఇచ్చారు. దూర ప్రాంతాల భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్చి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్న మహిళా భక్తులు

మమ్మేలు మల్లన్న..

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. మల్లన్నా.. మమ్మేలు అంటూ భక్తుల నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. శ్రావణమాసంలో చివరి వారం కావడంతో సుమారు 20 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఒడిబియ్యం, కేశఖండన, గంగిరేణి చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, స్వామిగౌడ్‌లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



రాజగోపురం ఎదుట భక్తుల సందడి

చరిత్రను వక్రీకరించేందుకు కుట్రలు

- సీపీఐ జిల్లా ఇన్‌చార్జి నరసింహారావు



మాట్లాడుతున్న నరసింహారావు

నర్సాపూర్: తెలంగాణ విమోచన దినోత్సవం పేరిట సాయుధ పోరాటం నుంచి విమోచన వరకు జరిగిన చరిత్రను వక్రీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని సీపీఐ జిల్లా ఇన్‌చార్జి నరసింహారావు ఆరోపించారు. ఆదివారం నర్సాపూర్‌లో జరిగిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సాయుధ పోరాటం నుంచి ఇప్పటి వరకు కమ్యూనిస్టులు 30లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టారని గుర్తుచేశారు. మెదక్ జిల్లాలో దివంగత సీపీఐ నాయకులు కేవల్‌కిషన్, చిలుముల విఠల్‌రెడ్డి భూ పోరాటాలు చేసి పేదలకు అండగా నిలిచారన్నారు. కమ్యూనిస్టులు బలహీనమయ్యారని వస్తున్న మాటల్లో నిజం లేదని అన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకుని చైతన్యవంతులైతేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. తెలంగాణ చరిత్రను ప్రజలకు తెలిసేలా ఈ నెల 11 నుంచి 17వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఖాలేక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

పక్షంలో బకాయిలు చె...

జహీరాబాద్: చెరకు రైతులకు చె... మొత్తం బకాయిలను పక్షం... చెల్లిస్తామని ట్రైడెంట్ చక్కర కర్మాగా... రామ్‌నాథ్ తెలిపారు. ఆదివారం... కర్మాగారం వాటాదారు కిజర్ యా... ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం...

వీర వనిత



కలెక్టరేట్‌లో ఐలమ్మ చిత్ర పటానికి నివాళ...

మెదక్ కలెక్టరేట్: బానిస బతుకుల ... విముక్తి కోసం రజాకార్లపై చాకలి ఐలమ్మ... పోరాటం నేటి యువతకు ఆదర్శమని ... మశాఖ జిల్లా అధికారి శంకర్ నాయక్ ... ఆదివారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ... ఘం ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్‌లో ... చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు... చారు. పట్టణంలోని నర్సాపూర్-చేగుంట ... ఐలమ్మ విగ్రహానికి అధికారులు, నాయకు... మాలలు వేసి నివాళి అర్పించారు. కార్య... సంక్షేమ అధికారులు సుధాకర్ రెడ్డి, వ... రెడ్డి, ప్రణయ్, రజక సంఘం జిల్లా అధ్య... గు స్వామి, యూత్ అధ్యక్షుడు మల్లారెడ్డి... య్, నాయకుడు చంద్రం, పట్టణ అధ్యక్షు... మల్లేశం, యాదగిరి, కుమార్, శివ త... పాల్గొన్నారు. పట్టణంలోని నర్సాపూర్ ... ఎక్స్‌రోడ్డులో ఐలమ్మ విగ్రహానికి సీపీఎం ... అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జి... దర్శి మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు పోరాట వారసులు..

కమ్యూనిస్టులే నిజమైన సాయుధ పోరా... సులనీ, వీరిని విమర్శించే హక్కు బీజేపీ...